# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం


11.09.2025





# రాజకీయ పోస్టులపై కేసులు చెల్లవు

## 'నల్లబాలు' కేసులో హైకోర్టు సంచలన తీర్పు



- విమర్శించడం.. భారత పౌరుడి వ్యక్తిగత స్వేచ్ఛ
- ఎవరి పరువుకు భంగమైతే వారే ఫిర్యాదు చేయాలి
- మూడో వ్యక్తి చేసే ఫిర్యాదుపై కేసులేవీ పెట్టొద్దు
- మేజిస్ట్రేట్ ఆదేశిస్తేనే కేసు నమోదు చేయాలి
- నల్లబాలుపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లు రద్దు
- పోలీసుల తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం
- ఏకపక్షంగా ఎఫ్ఐఆర్ నమోదు చెల్లదు: హైకోర్టు
- పోలీసులకు, మేజిస్ట్రేట్‌లకు మార్గదర్శకాలు జారీ

**ఘాటైన** విమర్శనాత్మక రాజకీయ పోస్టులు, ప్రసంగాలపై పోలీసులు యాంత్రికంగా కేసులు నమోదు చేస్తే చెల్లదు. పరువు నష్టం వాటిల్లిందనే ఆరోపణలతో చేసే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు.. ఫిర్యాదుదారు బాధిత వ్యక్తి అవునో కాదో పోలీసులు నిర్ధారణ చేసుకోవాలి. సోషల్ మీడియా పోస్టులతో సంబంధంలేని మూడో వ్యక్తి చేసే ఫిర్యాదులకు విచారణార్హత ఉండదు. పరువు నష్టం, ద్వేషపూరిత ప్రసంగం, హింసను ప్రేరేపించేది, సామాజిక అశాంతికి దారితీస్తుంది.. వంటి ఆరోపణలపై ఆధారాలు ఉంటేనే కేసు కొనసాగించాలి. కేవలం ఘాటైన రాజకీయ విమర్శ చేశారని చెప్పి నేరారోపణలు చేయడానికి వీల్లేదు.

**హైదరాబాద్:** సోషల్ మీడియాపై అక్రమ కేసులతో ఉక్కుపాదం మోపేందుకు యత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హకులతోపాటు చట్టపరిధిలోనే పోలీసులు పనిచేయాలని కోర్టు స్పష్టంచేసింది. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సోషల్ మీడియా యాక్టివిస్ట్ శశిధర్‌గౌడ్ అలియాస్ నల్లబాలుపై పోలీసులు మూడు కేసులు నమోదు చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. సోషల్ మీడియా (ఎక్స్)లో కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు నల్లబాలుపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆ మూడు ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ జస్టిస్ తుకారాంజీ బుధవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రాథమిక ఆధారాలు ఉంటేనే కేసు నమోదు చేయాలని, పదునైన రాజకీయ విమర్శలు, ఘాటైన వ్యాఖ్యలతో పోస్టులు ఉన్నాయని చెప్పి క్రిమినల్ కేసులను నమోదు చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. సామాజిక మాధ్యమాల్లో పోస్టులకు సంబంధించి కేసులు నమోదు చేయడంపై పోలీసులు, మేజిస్ట్రేట్ కోర్టులకు పలు మార్గదర్శకాలు జారీచేసింది. ట్వీట్లు చట్టబద్ధమైన రాజకీయ వ్యక్తీకరణ పరిధిలోకి వస్తాయని స్పష్టంచేసింది. ప్రాథమిక హక్కుల (మిగతా 14లో..)

# అభిషేక్ సిక్సర్ల మోత..

## 4.3 ఓవర్లలోనే మ్యాచ్ ముగించిన భారత్




**పదిహేడో** సీజన్ ఆసియా కప్‌ను భారత జట్టు అదిరపోయేలా ఆరంభించింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో దడ పుట్టిస్తూ యూఏఈకి ముచ్చెమటలు పట్టించిన టీమిండియా.. ప్రత్యర్థులకు వణుకు పుట్టించే విజయంతో టోర్నీలో ఘనంగా శుభారంభం చేసింది. తొలుత కుల్దీప్ యాదవ్ (4-7), శివం దూబే (4-3)ల విజృంభణతో ప్రత్యర్థి 57కే పరిమితం అవ్వగా.. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ(30) సిక్సర్లతో చెలరేగాడు. శుభ్‌మన్ గిల్(19 నాటౌట్) సైతం దంచేయడంతో 4.3 ఓవర్లలోనే జయభేరి మోగించింది. 9 వికెట్ల తేడాతో గెలు పొందిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆసియా కప్‌ను భారీ విజయంతో మొదలుపెట్టింది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన టీమిండియా సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ప్రత్యర్థికి దిమ్మతిరిగే షాకిచ్చింది. 58 పరుగుల ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత బంతికి ఫోర్ బాదగా.. రెండో ఓవర్లో శుభ్‌మన్ గిల్(19 నాటౌట్) ఫోర్, సిక్సర్ కొట్టడంతో చూస్తుండానే లక్ష్యం కరిగిపోయింది.

# కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే..నేనూ సిద్ధం

## ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. తానూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దామని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ.. కొత్త రాష్ట్ర కమిటీలో 10 నుంచి 12 మంది వరకు సికింద్రాబాద్ పార్లమెంట్‌కు చెందిన వారే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కమిటీలో గ్రామీణ నాయకులకు ఎందుకు చోటు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కమిటీతో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. రామచందర్‌రావు రబ్బర్ స్టాంప్‌లా మారారని విమర్శించారు. కొత్త కమిటీలో జనరల్ సెక్రటరీగా నియమితులైన అశోక్ తనపై ఇష్టారీతిన మాట్లాడారని, గతంలో ఆయన బీబీ నగర్ ఎయిమ్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. అలాంటి వ్యక్తికి పార్టీ ఎలా పదవి ఇచ్చిందని మండిపడ్డారు. పార్టీని నాశనం చేస్తున్నది ఎవరో త్వరలో వివరాలు వెల్లడిస్తానని చెప్పారు.

# తలపై కుక్కర్‌తో మోది.. కట్టేసి గొంతు కోసి..

## కూకట్‌పల్లిలో మహిళ దారుణ హత్య

### దారుణానికి పాల్పడిందిఆ అపార్ట్‌మెంట్‌లోని పనివారే

### బంగారు నగలు, డబ్బుతో పరారీ



**హైదరాబాద్ :** అపార్ట్‌మెంట్లోని వేర్వేరు ఫ్లాట్లలో పనివాళ్లు.. ఓ ఇంట్లో డబ్బు, నగలపై కన్నేశారు.. ఇంట్లోని మహిళ తలపై కుక్కర్‌తో మోది.. కాళ్లు, చేతులు కట్టేసి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. తర్వాత డబ్బు, నగలతో పారిపోయారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీ పవర్ వన్ 13వ అంతస్తులో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. సనత్‌నగర్‌లో స్టీల్ దుకాణం నిర్వహించే వ్యాపారవేత్త రాకేశ్ అగర్వాల్ భార్య రేణు అగర్వాల్(50), కుమారుడు శుభంతో కలిసి ఎనిమిదేళ్లుగా స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటున్నారు. వారి ఇంట్లో జార్కండ్‌కు చెందిన హర్ష పది రోజుల క్రితమే పనికి కుదిరాడు. ఆపై అంతస్తులోని మరొకరి ఇంట్లో రోషన్ కొన్నాళ్లుగా పనిచేస్తున్నాడు. పని చేస్తున్న ఇళ్లలోనే వారు నివాసం ఉంటున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో రాకేశ్ ఎన్నిసార్లు ఫోన్ చేసినా భార్య లిఫ్ట్ చేయలేదు. దీంతో ఇంటికి వచ్చిన ఆయన ప్లంబర్ సాయంతో ఫ్లాట్ వెనుకవైపు ఉన్న తలుపు లోపలికి వెళ్లారు. రేణు రక్తపు మడుగులో పడి ఉండడం చూసి హతాశుడయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పనివాళ్లు ఇద్దరూ కనబడక పోవడం, హంతకులు పెద్ద బ్యాగుతో ద్విచక్రవాహనంపై గేటెడ్ కమ్యూనిటీ నుంచి బయటికి వెళ్లినట్టు సీసీ కెమెరాల్లో రికార్డు అవడంతో హర్ష, రోషన్ ఈ హత్యకు పాల్పడినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలంలో ఆధారాలను బట్టి ప్లాన్ ప్రకారమే హత్య చేసి ఉంటారని.. ప్రెషర్ కుక్కర్‌తో తలపై బాది, కాళ్లు, చేతులు కట్టేసి, కూరగాయల కత్తులతో గొంతు కోసి చంపారని గుర్తించారు. హత్య తర్వాత నిందితులు స్నానం చేసి దుస్తులు మార్చుకున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వెంటనే ఐదు బృందాలతో గాలింపు చేపట్టారు. ఇళ్లలో పనిచేసేందుకు మనుషులను సరఫరా చేసే ఏజెంట్ నుంచి సమాచారం సేకరించారు. బుధవారం రాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. కానీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కాగా, జార్కండ్ నుండి పనికి వచ్చిన రోషన్, హర్ష హత్య చేసినట్టు భావిస్తున్నామని.. వారు ఇళ్లలో పనికి ఎలా కుదిరారు? ఎవరి ద్వారా వచ్చారనే వివరాలు సేకరిస్తున్నామని డీసీపీ సురేశ్‌కుమార్ తెలిపారు.



# నిమిషంలోపే కుల ధ్రువీకరణ పత్రం

## నూతన విధానంలో 15 రోజుల్లో 17,500 మందికి సర్టిఫికెట్లు.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీని వేగవంతం, సులభతరం చేశామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించిన నిమిషంలోపే పత్రాలు జారీ అవుతున్నాయని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన నూతన విధానంపై సచివాలయంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి రాష్ట్రంలో 15 రోజుల క్రితం కొత్త విధానం అమలులోకి తెచ్చామని తెలిపారు. ఈ 15 రోజుల్లో 17,500 మందికి పైగా కులధ్రువీకరణ పత్రాలు పొందారని పేర్కొన్నారు. 14

# సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు నోటిఫికేషన్



**హైదరాబాద్ :** సాదా బైనామా భూములున్న తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సాదాబైనామ కింద దరఖాస్తు చేసుకున్న భూముల క్రమబద్ధీకరణకు ఇవాళ నోటిఫికేషన్ విడుదల చేసింది. 12-10-2020 నుంచి 10-11-2020 మధ్యకాలంలో దరఖాస్తు చేసుకున్న సాదాబైనామ భూములను క్రమబద్ధీకరించనుంది. 26-08-2025న రాష్ట్ర హై కోర్ట్ ఇచ్చిన ఆదేశాలమేరకు ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది తెలంగాణ సర్కారు. ఈ పథకం కింద, గరిష్టంగా 5 ఎకరాల వరకు కేవలం కాగితాలపై నమోదైన భూములను క్రమబద్ధీకరించడం జరుగుతుంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, 2 జూన్ 2014 కు ముందు జరిగిన సాదాబైనామ లావాదేవీలు ఈ క్రమబద్ధీకరణకు వీలవుతాయి. ఈ పథకం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ , కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలోని భూములకు వర్తించదు. కానీ, నిర్దిష్ట నోటిఫైడ్ మండలాలు మినహాయిస్తారు. చిన్న, సన్నకారు రైతులకు 5 ఎకరాల వరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉంటుంది. అయితే 5 ఎకరాలకు మించిన భూములకు ఈ రుసుములు చెల్లించాలి. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమి యాజమాన్య హక్కులను చట్టబద్ధం చేయడం, పట్టాదార్ పాస్‌బుక్‌లు జారీ చేయడం జరుగుతుంది. ఈ పథకం గ్రామీణ రైతులకు తమ భూములను చట్టబద్ధం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. తద్వారా వారు రైత్వారీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను భూ యజమానులు పొందవచ్చు.

# గంగపురిలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు

**వాస్తవం : కాటారం**

పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కాటారం మండల పరిధిలో టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆదేశాల మేరకు, దామెరకుంట లైవ్‌స్టాక్ ఆఫీసర్ రాజేందర్, పశు వైద్య సహాయకులు రాజశేఖర్ పశువులకు టీకాలు వేశారు. బుధవారం కాటారం పశువైద్యశాల పరిధిలోని గంగపురి గ్రామంలోని పశువులకు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గు రించి రైతులకు సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను సమయానుకూలంగా టీకాలు వేయించుకోవాలని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు.



# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నుల పంపిణీ



**వాస్తవం:పర్కల్లు:** మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దం మోహన్,సాయికిరణ్, భూమేష్, వంశీ, శ్రీకాంత్ గౌడ్, గద్దం పవన్, మాదారపు,శ్రీనివాస్,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.... వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడలు

**వాస్తవం:కాటారం**



కాటారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కస్తూర్బా మోడల్ పాఠశాలలు,ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల విద్యార్థుల కోసం ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడలు ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించబడనున్నాయి. మండల విద్యాధికారి శ్రీదేవి వివరించిన ప్రకారం, సెప్టెంబర్ 15న బాలికల కోసం, 16న బాలుర కోసం పోటీలు జరుగుతాయి. వీటిలో పద్నాలుగు, పదిహేడు సంవత్సరాల వయో విభాగాల విద్యార్థులకు కొకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించబడతాయి. పద్నాలుగు సంవత్సరాల విభాగంలో పాల్గొనదలచిన వారు 01-01-2012లోపు జననం కలిగి ఉండాలి. పదిహేడు సంవత్సరాల విభాగంలో పాల్గొనదలచిన వారు 01-01-2009 తరువాత జననం కలిగి ఉండాలి. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, చదువు ధృవపత్రం, ప్రవర్తన ధృవపత్రం తో ఉదయం 9 గంటలకు కాటారం బాలుర గిరిజన గురుకుల జూనియర్ కళాశాల (టి.జి.టి.డబ్ల్యు.యు. ఆర్.జె.సి బాయ్స్) క్రీడా మైదానంలో హాజరు కావాలని సూచించారు. ఈ క్రీడల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేయడంతో పాటు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని మండల విద్యాధికారి శ్రీదేవి తెలిపారు.

# చాకలి ఐలమ్మకు రజక సంఘం ఘన నివాళి

**వాస్తవం : కాటారం**

తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన పేరు వీర వనిత చాకలి ఐలమ్మ. భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయురాలు ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాటారం సెంటర్లో ఘన కార్యక్రమం జరిగింది.కాటారం సెంటర్లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం తరపున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం రజక సంఘం అధ్యక్షులు పున్నం రాజయ్య, మూసాపురి నర్సయ్యతో పాటు ఐలయ్య, పున్నం శంకర్, లచ్చయ్య, సుమన్, పెనగొండ రాజయ్య, పైడాకుల సురేష్, కల్లగుంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.








# మూలవాగు బ్రిడ్జి పనులు ప్రారంభం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ నియోజకవర్గం ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తిప్పాపూర్ మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభించారు. దీంతో బ్రిడ్జి వద్ద భూమి చదును చేసే ప్రక్రియ జెసిబి సహాయంతో కొనసాగుతున్నాయి. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పట్టపగలే ఇసుక అక్రమ దందా

**కన్నెత్తి కూడా చూడని అటవీశాఖ**

**విజృంభిస్తున్న ఇసుక మాఫియా**

**అక్రమ సంపాదన ధ్యేయంగా దందా**

**నర్సాపూర్ : వాస్తవం**



నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలంలో ఇసుక మాఫియా రోజురోజుకు అధిక సంఖ్యలో విజృంభిస్తోంది. వాగులు, వంకలు, అడవి ప్రాంతాలు ఏవైనా వారి వ్యాపారమే ప్రథమంగా ఇసుక దందాను జోరుగా సాగిస్తున్నారు. మండలంలోని రాజిపేట గిరిజన తాండ పరిధి అటవీ ప్రాంతంలోని సంగమేశ్వర ఆలయ పరిసరాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమా ర్కులు. రోజుకు కొన్ని టన్నుల చొప్పున, ఇసుకను యదేచ్ఛగా పట్టపగలే తరలిస్తూ వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ సంపాదనే ధ్యేయం గా ఇసుక వ్యాపారానికి తెరలేపుతున్నారు. వెంకటా పూర్, రాజీపేట గ్రామ శివారు నుండి మానేపల్లి అటవీ ప్రాంతం వరకు ఉన్న అరణ్యంలోని వాగు నుండి అక్ర మంగా ఇసుకను తవ్వుతూ అందిన కాడికి దండు కుంటున్నారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో అక్రమార్కులు ఇసుక దందాను పట్టపగలే యదేచ్ఛగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వెల్లు వెత్తున్నాయి. ఇప్ప టికైనా అడవి శాఖ అధికారులు స్పందించి అరణ్యంలోని వాగు నుండి తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.



## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**వాస్తవం:రామకృష్ణాపూర్**

బి జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ బుధవారం40వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం అధ్యక్షుడు నడిగోట్ల తిరుపతి పూలమాలలు వేసి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవాధ్యక్షుడు మడికంఠ రాజయ్య, మహిళా అధ్యక్షురాలు జాలిగం రాజేశ్వరి, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి పట్టణంలోని తిలక్ నగర్ లో,తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి,పూలమాలలు వేసి, నివాళులర్పించిన, నాయకులు,అనంతరం మాట్లాడుతూ,భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, సాయుధ పోరాట కాలంలో,తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో,కోర్టు న్యాయములో,న్యాయం కోసం కొట్లాడిన,గొప్ప ప్రజాస్వామ్య వాది,చిట్యాల ( చాకలి ఐలమ్మ ),ప్రజాస్వామ్యకు పోరాట స్ఫూర్తి ఇమిడి ఉంది.మహిళా చైతన్యానికి, ప్రత్యేకంగా నిలిచిన చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దమనిషి,బొడ్డుపల్లి రామ్మూర్తి,గౌరవ అధ్యక్షులు, బొడ్డుపల్లి శ్రీనివాస్,బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి కుమార స్వామి, కంది లక్ష్మీరాజం,పవనూరి లక్ష్మయ్య,బొడ్డుపల్లి అశోక్, కృష్ణ,బొడ్డుపల్లి సంపత్, ముక్కెర రాజసం, గుడి కందుల శ్రీనివాస్,ఎల్లబోదారం మొగిలి,రాచమల్ల సతీష్,ముత్తునూరి మల్లికార్జున్, కొల్లూరి కనకయ్య, రమేష్, నరసయ్య,మున్సిపల్ తాజా కౌన్సిలర్లు,భూత గడ్డ సంపత్,తాడూరి శ్రీమన్, దొడ్డుపల్లి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న అదనపు కలెక్టర్

**వాస్తవం:కాటారం**





జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి బుధవారం కాటారంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె ముందుగా విద్యార్థులతో ముచ్చటించి వారి చదువు, వసతి, ఆహారం, క్రీడా సదుపాయాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపికగా విన్నారు. వారు చెప్పిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా గమనించి సంబంధిత సిబ్బందిని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తరువాత అదనపు కలెక్టర్ విజయలక్ష్మి వసతి గృహాలు, వంటశాల, నిల్వ గదులు, తరగతి గదులను సమగ్రంగా పరిశీలించారు. వసతి గృహాలలో శుభ్రత, మంచం దుప్పట్లు, మంచినీటి సదుపాయాలను తనిఖీ చేశారు. వంటశాలలో ఆహారం తయారీ విధానం, నిల్వ గదిలో ధాన్యాలు, కూరగాయల నిల్వ స్థితి, నాణ్యతను గమనించారు. తరగతి గదుల్లో బోధన పద్ధతులు, విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాల సరఫరా వంటి అంశాలను కూడా సమీక్షించారు.ఆపై విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూసి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో భోజనం చేస్తూ వారి దైనందిన జీవనం, భవిష్యత్తు లక్ష్యాలపై స్నేహ పూర్వకంగా మాట్లాడి ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు మెరుగైన వసతులు, ఆరోగ్యకరమైన ఆహారం, నాణ్యమైన విద్యతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను సాధించి, మంచి స్థానాలను సంపాదించాలని సూచించారు. సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయంగా తెలపాలని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరిబాబు, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భవనంపై పిడుగు పాటు

**ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్లో అకస్మాత్తుగా చిన్నపాటి వర్షం తో పిడుగుపాటు చోటు చేసుకుంది. ఆకస్మికంగా పిడుగు ఒక వ్యక్తి ఇంటిపై పడటంతో ఇంట్లో ఉన్న టెలివిజన్, ఫ్రిజ్, ఫ్యాన్స్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయి. ఇంటి పైభాగంలోని గోడకు పిడుగు తగలడంతో కొంత భాగం కూలిపోయింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అయితే, ఇంట్లో ఉన్న వారికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడం ఊరట కలిగించింది. వర్షాకాలంలో పిడుగు పాట్లు ఎక్కువగా సంభవించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.






# రైతులకు యూరియా వెంటనే అందించాలి

**సన్న వడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలి**

**రైతులకు యూరియా ఇచ్చేదాకా**

**బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది**

**ామాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**

కాంగ్రెస్ పార్టీ రైతులకు సకాలంలో అందించాల్సిన యూరియా ఇవ్వకుండా అరిగోస పెడుతుందని పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కోరుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి కమాన్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించి,కమాన్ వద్ద పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ కలిసి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున వెంటనే యూరియా ఇవ్వాలని,సన్నబడ్లకు చెల్లించాల్సిన బోనస్ వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన యూరియా ఇవ్వమని అడిగితే నానారకాలుగా,రైతులను అవమానించే విధంగా మాటలు మాట్లాడుతూ, యూరియా కోసం లైన్లలో నిలబడ్డ రైతులను ఉద్దేశించి,కిరాయికి తీసుకొచ్చి పెట్టారనీ,అంతే కాకుండా వచ్చే పంట కోసం కూడా రైతులు యూరియాను నిలువ చేసుకుంటున్నారని తప్పుడు మాటలు మాట్లాడడం శోచనీయమన్నారు.రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా రేపు వస్తది, మాపు వస్తది అంటూ కాలయాపన చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్న ఈ సందర్భాన్ని బట్టి పెద్దపల్లి నియోజకవర్గ స్థాయిలో రైతు సోదరులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూరియా ఇవ్వాలంటూ,ఈ ప్రభుత్వాన్ని కోరుతూ ర్యాలీ తీసి,రాస్తారోకో చేయడం జరుగుతుందన్నారు. మనకు అవసరమైన యూరియా కోసం మన హక్కుగా మనం కొట్లాడాలని,మనకు రావాల్సిన దాని కోసం కచ్చితంగా మనం అడగాల్సి ఉంటుందని, అడగంది అమ్మ అయినా బువ్వ పెట్టదన్నట్టు,ఈ ప్రభుత్వాన్ని నిలదీయకపోతే మనకు ఈరోజు యూరియా వచ్చే పరిస్థితి లేదని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.రైతులు ఆరుగాలం కష్టపడి భూమి దున్ని,నాటు వేసి,మొదటి దఫా మందులు వేసుకొని యూరియా వేయడానికి యూరియా వైపు చూస్తే, ఒక్క యూరియా బస్తా ఇవ్వకుండా,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందన్నారు.ఎన్నికలకు ముందు ఆరు గ్యారెం టీలు,అదేవిధంగా దాదాపు 420 వాగ్దానాలు చేసి,ప్రజ లను నమ్మించి ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన ఈ ప్రభు త్వం,ఇప్పటివరకు ఏ ఒక్కటి నెరవేర్చకుండా, రైతుల ను,విద్యార్థులను, మహిళలను,దివ్యాంగులను, వృద్ధులను ప్రతి వర్గాన్ని నిలువునా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముం చుతా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథా లయ చైర్మన్ రఘువీర్ సింగ్,మాజీ జెడ్పిటిసిలు గంట రాములు,వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,మోహన్ రావుల తో పాటు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, పెద్దపల్లి మం డల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, నియోజకవర్గంలోని అన్ని మండలల అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# పీర్జాదిగూడలో అంగరంగ వైభవంగా గణేష్ శోభయాత్ర

**1,10,000కు లడ్డును దక్కించుకున్న**

**మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**

**మేడిపల్లి : వాస్తవం :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కమలానగర్ కాలనీలో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనం సందర్భంగా నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. డప్పు చప్పులు, మంగళ వాయిద్యాలతో, ఊరంతా ఉత్సాహంగా పాల్గొని కన్నుల పండుగ వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై, లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి స్వయంగా బహుమతులు అందజేశారు.68 కిలోల లడ్డూను రూ.1,10,000కి జక్క వెంకట్ రెడ్డి కైవసం చేసుకోగా,చిన్న లడ్డూను రూ.60,000కి పబ్బతి సాయిరాం సొంతం చేసుకున్నారు.శాలువాను రూ.20,000కి చిందం రామస్వామి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బోయిన్పల్లి దగడు సాయి, వెంకన్న గౌడ్, శ్యామల సాయిలు, నర్సింహా, ఆంజనేయులు, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, యువత కమిటీ సభ్యులు, స్థానిక వాసులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



**ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

# మంద సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



**మేడిపల్లి : వాస్తవం:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా మైనారిటి నాయకులు అబ్దుల్ అలీం, మొహమ్మద్ తాజుద్దీన్, అలీ, పాషా, ఖలీల్, వహీద్, అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ మంద సంజీవ రెడ్డి ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే నాయకుడని బోడుప్పల్ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

## అంగన్వాడీలో సామూహిక శ్రీమంతం



**వాస్తవం: చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంగన్వాడి-2 కేంద్రంలో సూపర్ వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో గర్భిణీలకు బుధవారం సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు పండ్లు అందించి, గాజులు తొడిగి శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ద్యావనపల్లి జ్యోతి, ఆయా బుర్ర మంజుల, మహిళలు, గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

## పాఠశాల మైదానం తోటలో కూరగాయల సాగు



**వాస్తవం : చందుర్తి**

మండలంలోని నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్లో నాటిన కూరగాయల మొక్కలు కాత దశలో ఉన్నాయి. దీనిలో టమోటో, చిక్కుడు, బెండకాయ, సొరకాయ, కాకర, బీరకాయ, పచ్చి మిర్చితో పాటు క్యాబేజీ మొక్కలు నాటారు. అవి ఇప్పుడు కూరగాయల కాస్తుండడంతో ప్రధానోపాధ్యాయులు జితేందర్ వాటిని పరిశీలించి కోయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో, బ్యాంక్ మేనేజర్‌లను సత్కరించిన బిజెపి శ్రేణులు



**వాస్తవం: చందుర్తి**

చందుర్తికి బదిలీ పై నూతనంగా వచ్చిన ఎమ్మార్వో భూపతి ని బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బిజెపి శ్రేణులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్‌ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోంచెట్టి రాకేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**వాస్తవం : ఏర్గట్ల :** మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ నాయక్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ అనగారిన వర్గాల ప్రజలతో పాటు సబ్బండ వర్గాల ప్రజల కోసం రజకారులు, దేశ్ ముఖ్, భూస్వాముల మీద ఎదురు తిరిగి భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసి పేద ప్రజల జీవితాలు మార్చడం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం అధ్యక్షుడు మునిమాణిక్యం అశోక్, సంఘ సభ్యులు మహేష్ సాయి కిషన్ కాంగ్రెస్ పార్టీ



జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నల శివకుమార్ జిల్లా డెలిగేట్ గడ్డం జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు జైనోద్దీన్, గన్నారపు రాజేశ్వర్ బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు దిబ్బ సుదర్శన్, ఆయా పార్టీల నాయకులు మోహన్ రెడ్డి,దేవుడు నర్సయ్య, సహదేవ్ సురేష్ యాదవ్, మంగలి గంగాధర్, తదితరులు, పాల్గొన్నారు.

# నెలన్నర రోజుల్లో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్‌తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే, చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ.. రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ని కోరారు. దేవాలయానికి సంబంధించి రోడ్డు,అతిథి గృహం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఓదెల ఆలయానికి 4 లైన్ రోడ్డు,సెంట్రల్



లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు.గతంలో తన హయాంలో దేవాలయానికి విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు.భూ సమస్యల పరిష్కారానికి చర్యలు అనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని,అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సకాలంలో విధులకు హాజరు కావాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి,తహసీల్దార్ ధీరజ్ కుమార్,ఎంపీడీవో తిరుపతి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సాయం

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వైద్య చికిత్స నిమిత్తం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు. జిల్లాలోని బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది. స్పం



దించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్‌కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

# యూరియా కొరతపై కాంగ్రెస్, బీజేపీ డ్రామాలు

**కృత్రిమ కొరత అని సీఎం అబద్ధాలు**
**15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం**
**కేంద్రం 8.32 లక్షలే ఇచ్చింది**
**కేసీఆర్ హయాంలో యూరియా కొరత లేదు**
**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**నర్సాపూర్ : వాస్తవం**

యూరియా కొరతపై కాంగ్రెస్ బిజెపిలు హై డ్రామా లాడుతున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఎక్కడ చూసిన రైతుల ధర్నాలు రాస్తారో కోలు కనిపిస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన యూరియా లేక రైతులు అల్లాడుతున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఒకరిపై ఒకరు నెపం వేసుకుం టూ ఇరు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని విమ ర్శించారు. రాష్ట్రంలో ఏరియా కొరత లేదని కృతమ కొరత సృష్టిస్తున్నాయని సీఎం రేవంత్ అబద్ధాలు చెబు తున్నారు. మెదక్ జిల్లాలో సెంటర్ పై మహిళలు రైతు లు దాడి చేశారన్నారు. ముఖ్యమంత్రికి కళ్లుంటే నిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. సీఎం మంత్రులు మాటలు తప్ప పనులు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాత రోజులు చేస్తామని చెప్పినట్లుగానే మళ్లీ ఆ రోజులు తీసుకొచ్చిందన్నారు. యూరియా పంపిణీ పోలీసులను పెట్టి ఎరువులు సర ఫరా చేస్తున్నారని తెలిపారు. పండ్లు తోముతున్నారా అని విమర్శించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలలో ఉన్న మంత్రులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో వర్షాకాలానికి 15 లక్షల టన్నుల యూరియా అవసరం కానీ కేంద్రం 8.32 లక్షల మెట్రిక్ టన్నులే ఇచ్చింద న్నారు. అందులో వచ్చింది. 5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రులు ఏమి తెలియనట్లే నటిస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ హ యాంలో ఎప్పుడు ఎరువుల కొరత రాలేదని తెలిపారు. కెసిఆర్ ఏప్రిల్ మే నెలలోనే ఎరువులపై సమీక్ష జరిపే వారని తెలిపారు. అవసరమైన ఎరువులను ముందే బంపర్ స్టాక్ పెట్టించే వాళ్లని గుర్తుచేశారు. ప్రభుత్వా నికి ముందుచూపు లేక పోవడంతో రాష్ట్రంలో యూరి యా కొరత ఏర్పడిందన్నారు.



## ఫైనల్ పోలింగ్ స్టేషన్, ఫోటో ఓటర్ల లిస్ట్ ప్రదర్శన

**వాస్తవం: జైపూర్**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల అనుసరించి ముఖ్య కార్య నిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, మంచిర్యాల ఆదేశముల మేరకు ఈ రోజు జైపూర్ మం డలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో 2 వ సాధారణ/ ఎన్నికలు 2025 ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా తేదీ 10/09/2025 బుధవారం రోజున ఎంపీటీసీల వారీగా, ఫైనల్ ఫోటో ఓటర్ల జాబితా లను, ఫైనల్ పోలింగ్ స్టేషన్ల జాబి తాలను మండల పరిషత్ కార్యాలయం జైపూర్ నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సత్యనారా యణ, ఎంపీవో శ్రీపతి బాపు రావు, కార్యాలయ సూప రింటెండ్ భాగ్యలక్ష్మి, ఏ పి ఓ శ్రీ బాలయ్య ఇతరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో న్యూట్రిషన్ హెల్త్ డే



**వాస్తవం:మోత్కూరు**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం లోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం న్యూట్రిషన్ హెల్త్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెం ట్ బీ. నాగమణి మాట్లాడుతూ న్యూట్రిషన్ హెల్త్ డే లో భాగంగా గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్మావహించి, 5సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. గర్భిణీ అని తెలిసిన 12 వారాల లోపు ప్రభుత్వ ఆస్పత్రిలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించే సేవలను వివరించారు. గర్భిణీలు అంగన్వాడీ ల్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలు ఆరో గ్యంగా ఉంటారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు చింతల విజయ, చుక్క సునీత, ఆశా కార్యకర్త గుగ్గిళ్ల ఉమ, ఆయా కె.మమత ,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కళా ప్రతిభతో మెరిసిన కేజీబీవీ విద్యార్థిని వర్షిణి

**వాస్తవం:కాటారం**

కాటారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి గర్వకారణంగా విద్యార్థిని బండ వర్షిణి రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపికైంది.జిల్లా స్థాయి కళా ఉత్సవాల భాగంగా జరిగిన పోటీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న వర్షిణి ఒంటరి గా నం (సోలో సాంగ్ – వోకల్ మ్యూజిక్) విభాగంలో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించింది. తన మధురమైన గాత్రంతో ప్రేక్షకులను అలరించి, న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది.విద్యాలయ ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ…"వర్షిణి సాధించిన ఈ విజయంతో కేజీబీవీ కాటారం పేరు మరింత వెలు గొందింది. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా అదే ప్రతి భను కనబరుస్తుందని నమ్మకం ఉంది" అని అభినం



దనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు వర్షిణిని శుభాకాంక్షలు తెలుపుతూ మ రిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వర్షిణి రాష్ట్ర స్థాయిలో కాటారం విద్యార్థుల ప్రతిభను ప్రతి ఫలింపజేయాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు

**ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (వాస్తవం)**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి తీరం దాసు గోపి హాల్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అను రాధ మాట్లాడుతూ చమట మాది, చేను మాది, పంట మాది, మా బతుకులపై మీ పెత్తనం ఏంది? అని దోపిడి దొరలకు ఎదురు తిరిగి వీరవనితగా నిలిచిన మన ఐలమ్మ నేటి మహి ళలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను




ఏకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధి కారి కల్లూరి నాగమణి, ఐద్వా నాయకురాలు కొత్త లలిత, బూడిద రాజల్ల, గంధ మల్ల రేణుక, శ్రావణి, భార్గవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు,విద్యార్థినిలు సమస్య ఉంటే నిర్భయంగా సంప్రదించండి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్ బృందం కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్ మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.గత నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 3 కేసులు,5 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించచడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..... విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత ఐలమ్మ

### పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత,తెలంగాణ సాయుధపోరాటంలో రజాకారుల దోపిడిని ఎదిరించి రోకలి బండను ఎత్తి ఎదిరించి,ఒక్కచెత్తో కోడవలి పట్టి మావోయిస్టుల సిద్ధాంతాన్ని నమ్మిన అలుపెరగని ధైర్యశాలిని, మహిళ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ ఆని సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతిర్దపు రాజులు ఆన్నారు.ప్రజల కోసం భూస్వాములను ఎదిరించి మహిళ ఐనా వెనకడుగు వేయకుండా తన తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ ఆనీ కొనియాడారు,నేటి ప్రజాస్వామ్యంలో ఎక్కడైతే ఆణిచివేతికు నియంతృత్వానికి గురైతే ఆమె చాకలి చూపిన దైర్యమే స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్,కృపాల్,మంతె సందీప్, పర్వే జ్, అంజత్ పాషా,అంజయ్య, షాహిద్,దేవరాజు, అరుణ్, పోతు అనిల్,సయ్యద్ బాబా,పులి రవి, రాధాకృష్ణ రావు,ప్రేమ్ చారీ,రాకేష్,మధు,కలీల్ పాల్గొన్నారు.

# దళిత వాడలో పల్లెనిద్ర

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి : వాస్తవం**

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గత రాత్రి జిల్లాలోని మోటకొండూరు మండలం వట్టూరు గ్రామ పరిధిలోని అర్దాసి పల్లి దళితవాడలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులతో సహపంక్తి భోజనములో ముగించుకొని దళితవాడలో బస చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వ్యవసాయ బావుల సమీపంలో బుధవారం ఉదయం దినసరి కార్యక్రమాలు ముగించుకుని జిల్లా మండల గ్రామస్థాయి అధికార యంత్రాంగంతో వాడలో ఇంటింటా తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 25 మందికి ఇండ్లు మంజూరు పత్రాలు అందజేసి ముగ్గు పోయించారు. ఐలయ్య వెంట మండల జిల్లా అధికార యంత్రాంగం నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయవాదులు విధుల బహిష్కరణ

**వాస్తవం: సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరిగిన దాడులను ఖండిస్తు విధులను బుధవారం బహిష్కరించారు.సోమవారం రోజున ఉదయం మేడ్చల్ మల్కాజిగిరి కి సంబంధించిన ఒక న్యాయవాదిపై దాడి జరిగినది అదే సోమవారం సాయంత్రం ఖమ్మంలో మరొక సీనియర్ న్యాయవాదిపై ఆఫీసులోకి చొచ్చుకు వచ్చి ఆయన పై దాడి చేయడం గర్హనీయం, ఇలాంటి సంఘటనల ను నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోర్టు విధులను బహిష్కరిస్తు ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ...న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. న్యాయవాదుల రక్షణ చట్టం డ్రాఫ్ట్ బిల్లు పై కమిటీ వేసి ఆ



యొక్క డ్రాఫ్ట్ బిల్లును రెడీ అయినప్పటికీ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టి బిల్లు ను ఆమోదింప చేసుకొని గవర్నర్ కి పంపించి ఈ వచ్చే శీతాకాల సమావేశంలో ఈ యొక్క బిల్లును ప్రవేశపెట్టి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.




## ముదిరాజుల సమిష్టి కృషితో

# గుడి నిర్మాణం పూర్తి చేస్తాం

### అధ్యక్షులు శివశేఖర్

**వాస్తవం : అందోల్**



ముదిరాజ్ బంధువుల సమిష్టి కృషితో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని అందోల్ జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివ శేఖర్ అన్నారు. బుధవారం నాడు ముదిరాజ్ సంఘం ఆవరణలో నిర్మించ తలపెట్టిన ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 లక్షల అంచనా తో నిర్మించ తలపెట్టిన గుడి నిర్మాణాన్ని ముదిరాజ్ బంధువుల సమిష్టి కృషితో త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. దీనికి అవసరమైన బోరుబాయిని ఉదయం తవ్వించామని ఇందులో నీరు పుష్కలంగా పడిందని ఇది మంచి శుభ సూచకమని తెలిపారు. ఇకముందు ముదిరాజ్ బంధువులు ఆలయ నిర్మాణానికి కమ్యూనిటీ భవనానికి సలహాలు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. దీనికోసం అవసరమైన నిధులను త్వరలో విరాళాలు సేకరిస్తామని ఆయన తెలిపారు. ముది రాజు యూత్ అధ్యక్షులు డాకూరి శివశంకర్. కార్యదర్శి తుపాకుల సునీల్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్క ముదిరాజ్ బంధువు పాటుపడా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు ఉలువల మానయ్య, సత్తయ్య, వెంకటేశం, నర్రా నాగేష్, పి శంకర్, అన్న యాదగిరి, చిన్న, డాకూరి రాజేష్, ఏర్పుల శివయ్య ,రమేష్, ఏ కృష్ణ, మదారి నాగరాజ్, సిహెచ్ సంతోష్, రాము, పవన్, అశోక్, రాములు మేస్త్రి ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలికి

# ఆత్మీయ సన్మానం

**వాస్తవం : చందుర్తి**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయురాలు నాతరి నాగమణి ని చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ.... అంకితమై పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దడం కోసం నిరంతరం శ్రమించినట్లయితే అందరు ఉత్తమ ఉపాధ్యాయులే అవుతారని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల దీక్ష నిరంతర శ్రమ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉండాలని, అలాంటి ఉపాధ్యాయులే దేశ భవిష్యత్తును పిల్లల ద్వారా నిర్మించడంలో ముందుంటారని తోటి ఉపాధ్యాయులు రాకం రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగం శ్రీనివాస్, వంగ తిరుపతి, కృష్ణారెడ్డి, కటుకూరి ముఖేష్, కోరెపు శ్రీనివాస్, బానోత్ రాజు, కొత్తపల్లి శ్రీధర్, మాదవి, నవ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఉపాధ్యాయులపై భారాన్ని తగ్గించండి

### బి ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్

**వాస్తవం: వేములవాడ**



ప్రాథమిక ఉపాధ్యాయులపై భారాన్ని తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ యూనియన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. వేములవాడ మండల ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో బుధవారం సభ్యత్వం సేకరించారు. మండలంలోని హన్మజిపేట ఉన్నత పాఠశాలలో ఎస్ టి యు వేములవాడ రూరల్ మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం వ్యవహరించారు. ఈ ఎన్నికలలో ఎస్ టి యు వేములవాడ మండల అధ్యక్షులుగా ఎం కిషన్, మండల ప్రధాన కార్యదర్శిగా జి మహేష్, కోశాధికారిగా పి శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం నూతన మండల శాఖను అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై సాంకేతిక పని భారాన్ని తగ్గించాలని, విద్యా బోధనకు ఉపాధ్యాయులకు ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని విద్యాశాఖను కోరారు.

## వివిధ గ్రామపంచాయతీల్లో

# చెరువుల వేలం



**వాస్తవం, జైపూర్**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఎలకంటి, వెంకట్రావుపల్లినర్సింగాపూర్ ,గంగిపల్లి కిష్టాపూర్ రమ్మీపూర్, నర్వ, టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలో గల చెరువులకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది . ఈ యొక్క వేలంలో నర్వ రూ: 12,000 కిష్టాపూర్,9535, రమ్మీ పూర్ రూ: 9535, గ్రామ సభ్యులు పాల్గొని చెరువులు వేలంపాటలో గెలుచుకోవడం జరిగింది. ఇట్టి వేలంపాటలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్, ఎంపీడీవో, ఎంపీ ఓ శ్రీపతి బాపురావు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక

**వాస్తవం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

జైపూర్ మండల కేంద్రంలో జరిగినటువంటి స్థానిక ఎన్నికల సమావేశానికి ముఖ్యఅతిధిగా ఏమ్మెల్సీ మల్క కొమురయ్య హాజరయ్యారు. మల్కా కొమురయ్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామాలలో బీజేపీ కార్యకర్తలు గ్రామంలో ఉన్నటువంటి సమస్యల మీద ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలు నాయకులు యువత నడుం బిగించి గ్రామ భవిష్యత్తు కోసం కొట్లాడే విధం గా చూడాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీ లు పెడుతూ ప్రజలను మరొక్కసారి మోసం చేస్తుంది. అనే విషయం తెలంగాణ ప్రజలకు అర్థమవుతుంది మాట ఇవ్వడంలో ముందున్న కాంగ్రెస్ ఆ మాట నిల బెట్టుకోవడంలో చివరి దశలో ఉంది. అన్న విషయం ఈ తెలంగాణ ప్రజలకు అర్థమవుతుంది జైపూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి 50 మందికి పైగా పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.






## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



వాస్తవం : చందుర్తి
వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం చందుర్తి మండల కేంద్రంలో రజక సంఘ ప్రతినిధులు, వివిధ పార్టీల స్థానిక నేతలు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ వీర నారి అని, తొలి తెలంగాణ రైతు సాయుధ పోరాట యోధురాలని, ఆమె తెగువ ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆ రోజుల్లోనే ఒక మహిళ అయి ఉండి ఎందరో పెత్తందారులతో, దొరలతో, రజాకాలతో పోరాడి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల రజక సంఘం అధ్యక్షులు సుద్దాల నరసయ్య, కోశాధికారి కొడగంటి గంగాధర్, చందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి మల్లయ్య, సభ్యులు, యువకులు, చందుర్తి తాజా మాజీ నాయకులు పులి సత్యం, తిప్పని శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, గొట్టె ప్రభాకర్, బత్తుల కమలాకర్, చిర్రం తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన భవనాల నిర్మాణాలకు భూమి పూజ



వాస్తవం : తంగళ్ళపల్లి
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, బద్దనపల్లి గ్రామాలలో నూతన అంగన్ వాడి కేంద్రాలకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి భవనాలు ఒక్కటిగా సుమారు 12 లక్షల రూ"వ్యయంతో మంజూరి కాబడింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ డైరెక్టర్లు బాలు,పరుశురాం ,అంగన్వాడీ సూపర్ వైజర్ సుష్మిత ,మండల ఏ ఈ మహేష్ మండల విద్యాధికారి రాజు నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్,కళ్లెం మధు,ఎగుర్ల ప్రశాంత్,గుగ్గిళ్ళ అభి,ప్రశాంత్ ,మల్లేష్,ఎల్లబిబియ్య గ్రామ అధికారులు,అంగన్వాడీ సిబ్బంది ,గ్రామల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు



శంకరపట్నం : వాస్తవం :
శంకరపట్నం మండలంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మకు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ సురేఖ, ఎస్సై శేఖర్ రెడ్డి లు హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మండల అధ్యక్షులు , గోపగోని బస్వయ్య, గంట మహిపాల్, బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, సముద్రాల సంపత్, పంచాయతీ కార్యదర్శి దుర్శెట్టి నర్సయ్య, రజక సంఘం మండలాధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతి కుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, నాయకులు నాంపల్లి శంకరయ్య, కల్లెపల్లి కిరణ్, దండు సమ్మయ్య, నేరళ్ల సంతోష్, పావురాల శ్రీనివాస్, పావురాల సదానందం, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పేదలకు అన్నదానం

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




వాస్తవం : వేములవాడ
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1601 వ రోజుగా బుధవారం వేములవాడ పట్టణంలోని జాతరా గ్రౌండ్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా పులి రవికుమార్ గౌడ్- రేణుక దంపతులు, కొండ సారిక జ్ఞాపకార్థం సంకెపల్లి వాస్తవ్యులు వీరి మేనమామ అత్తమ్మ రంగరాజు -అనూష దంపతులు, జూలపల్లి దామోదర్ రావు జ్ఞాపకార్థం వీరి కుమారుడు కోడలు జూలపెల్లి రాజు- ప్రణీత దంపతులు, కుటుంబ సభ్యులు,శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ - జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ - శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ దానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 9246939388 నంబర్ కు సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, ప్రతాప నటరాజు, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్, నమిలకొండ పవన్ కుమార్, పులి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మకు
## ఘన నివాళులు



వాస్తవం: రాజేంద్రనగర్
వీర వనిత చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా పలువురు ఘన నివాళులు అర్పించారు. బుధవారం మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని శివాజీ చౌక్ వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం నేతలు పాల్గొన్నారు.




## రాజన్న సిరిసిల్లా జిల్లా మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక

వాస్తవం : గంభీరావుపేట
రాజన్న సిరిసిల్లా జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా, గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ ను,సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ నియమించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గౌడ హక్కులకై,సమస్యలకై, నిరంతరం పోరాడుతనని, గౌడుకుల స్తుల ఐక్యత కోసం కృషి చేస్తానని ,నాకు ఇంత పెద్ద బాధ్యతలు నా మీద ఉంచినటువంటి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,నాయకులు లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి,సుద్దాల శ్రీనివాస్,ఆరేపల్లి బాలు,మైనార్టీ నాయకులు హమీద్,ఎగుర్ల ప్రశాంత్,కిషన్,చెన్న ప్రశాంత్, బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

### జుక్కల్ మండల స్థాయి

## ఎస్ జి ఎఫ్ క్రీడలు

**ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్**





**వాస్తవం : జుక్కల్**

జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడలను మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆయిల్వార్ సౌజన్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారవుతామని ఆయన అన్నారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు కొనసాగుతాయని అన్నారు. విద్యతోపాటు,క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీఓ రాము, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పీజీ హెచ్ ఏం లాలయ్య,హీరా నాయక్,చంద్రకాంత్,శ్రీనివాస్, పీఈటీలు ధానయ్య రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు నిబద్ధతతో

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**వలిగొండ: వాస్తవం**



ఉపాధ్యాయులు నిబద్ధతతో విద్యాభివృద్ధికి, విద్యార్థుల ప్రత్యేక అభివృద్ధికి కృషిచేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉపాద్యాయుడు విద్యాభివృద్ధికి కృషి చేసి విద్యార్థులను ఉత్తమంగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. హైదరాబాదకు చెందిన కీర్తి శేషులు గుర్రం కళావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎక్జ్యూటివ్ ఇంజనీర్ గుర్రం ఇంద్రసేనా రెడ్డి సౌజన్యంతో ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో, మెమొంటోలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలం ధర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, మాజీ ఎంపిపి నూతి రమేష్, మండలంలోని వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య**

**వాస్తవం:రామగిరి**



రామగిరి మండల కేంద్రం పన్నూరు చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త, రామగిరి మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని ఐలమ్మ స్ఫూర్తితో అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని అదేవిధంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు నడవాలని చాకలి ఐలమ్మ రజక జాతిలో పుట్టినందుకు గర్విస్తున్నామని,అదేవిధంగా ఐలమ్మ స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తూ సమాజంలో మన గౌరవం దక్కే విధంగా ఆత్మగౌరవంగా బ్రతకడానికి ప్రతి ఒక్క రూ ఐక్యంగా ముందుకు సాగాలని,చాకలి ఐలమ్మ విగ్ర హాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పి మరింత ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించే విధంగా చర్యలు చేప ట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా రజక సంఘం యు వజన విభాగం అధ్యక్షులు బండి రంజిత్ రామగిరి మం డలం రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ సెక్రటరీ కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు సెం టినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మ య్య ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య,చెలికట్ల మల్లేష్, బండి ఆనంద్,కొల్లూరి రాములు,జంగాపెల్లి రవి,ధర్మల శ్రీనివాస్,మాదాసి కన కయ్య,జాలిగాపు ప్రదీప్,మిట్టపల్లి లింగయ్య రజక యు వజనసంఘం నాయకులు మైలారం శ్రీనివాస్, శ్రీకాం త్,చిప్ప రాకేష్,రవి,సురేష్, మాదాసి శ్రీనివాస్,మూడు శివకుమార్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమేనా..?

**కేటీఆర్**



హైదరాబాద్ : ఓటు తమకు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను బెదిరిస్తోందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆరోపించారు. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉపఎన్నికలో పంచి గెలవడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఉదయం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలుచేయకుండా తమ అసమర్థతను అప్పులపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు తీవ్రంగా ద్వేషిస్తున్నారన్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్‌ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదన్న కేటీఆర్.. ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనడానికి అదే నిదర్శనమని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరలేదన్న అక్కసుతో బీఆర్ ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుందని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే, తమ ఇండ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టే అని హెచ్చరించారు. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్.. దుర్గంచెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా..? అని ప్రశ్నించారు.



# శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహణ

వాస్తవం : రామగిరి



ఎనిమిదవ కాలనీ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యం లో రామగిరి,కమాన్పూర్,ముత్తారం,రామగుండం మండలాల పరిధిలోని ఇంజనీరింగ్,డిగ్రీ,ఇంటర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాల, అన్ని ప్రైవేటు స్కూళ్లలోని 8,9,10 తరగతి విద్యార్థులకు "కృతజ్ఞత-పరిపూర్ణ జీవనమునకు మార్గం"అనే అంశం పై,ఇంటర్,డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి,మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అనే అంశం మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఈ పోటీల లో సుమారు రెండువేల ఒక వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో జేఎన్టీయూ కళాశాల,పన్నూరు కస్తూరిబా,గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల,దర్యాప్తు మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలతో సహ కల్వచర్ల,నాగెపల్లి,బేగంపేట,కమాన్పూర్,రొంపికుంట,ఎల్కలపల్లి,నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, రత్నాపూర్,కేకే నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు,8వ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల,స్పందన స్కూల్ కృష్ణవేణి స్కూల్,శాంతినికేతన్ పాఠశాల,సెంటినరీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్,వాణి,ప్రగతి పాఠశాల విద్యార్థులు ఇంగ్లీషు లేదా తెలుగు మీడియంలో వ్యాసరచన చేయగా జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు,రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర శ్రీసత్యసాయి సేవాసంస్థ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాలతో 8వ కాలనీ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో శ్రీసత్యసాయి సేవాదళ్ సభ్యులు పరిశీలకులుగా వ్యవహరించారు.

## డ్రగ్స్,గంజాయి,మాదకద్రవ్యాలు నివారించాలి



వలిగొండ : వాస్తవం

ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి,మాదక ద్రవ్యాలను నివారించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలించాలని, డ్రగ్స్ దందా చేసే వారిని కఠినంగా శిక్షించాలని నిరసన చేసి ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం డ్రగ్స్ దందా చాప కింద నీరులా ప్రవహిస్తుందని, ఇటీవల చర్లపెల్లి ఇండస్ట్రీలో కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుబడ్డాయని,అన్ని ఇండస్ట్రీలలో అధికారులు తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మారోజు నర్సింహా చారి,సుద్దాల సాయికుమార్,గుండెగాని నాగరాజు,సాయి ,రేవంత్,పోలేపాక యాదయ్య,సాల్వాద్రి రవీందర్,బోడిగా సుదర్శన్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు సొంతింటి సాకారం కోసం

# ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం

తుమ్మల రాజారెడ్డి -సీఐటీయు

వాస్తవం : రామగిరి



బుధవారం రామగుండం-టు ఏరియాలోని ఓసిపి-త్రీ కృషి భవన్ నందు ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ,సింగరేణి కార్మికులకు హౌసింగ్ బోర్డ్ ద్వారా సొంత ఇల్లు అమలు చేయడం వల్ల సింగరేణి సంస్థకు వేలకోట్ల రూపాయలు లాభం జరుగుతుందని,అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లాభదాయకంగా ఉంటుందని,30 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసి రిటైర్మెంట్ తర్వాత వచ్చిన డబ్బులు ఇల్లు కట్టుకోవడానికి అయిపోతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తుంటే సింగరేణి కార్మికుడు మాత్రమే సంవత్సరాలు తరబడి ఉద్యోగం చేసిన తర్వాత వచ్చిన డబ్బులతో ఇల్లు కొనుగోలు చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య నుండి విముక్తి కావాలంటే సొంతిల్లు ఒకటే మార్గం అని సొంతిల్లు సింగరేణి కార్మికులకు అందించడం కోసం అవసరాయమైతే ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధపడతానని కార్మికులందరికీ సమక్షంలో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి,అధ్యక్షులు వినయ్,ఓసిపి-త్రీ ఫిట్ సెక్రెటరీ సారంగం,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ వినేష్, వైస్ ప్రెసిడెంట్ రామ్ ప్రసాద్,నరసింహ, శివకుమార్,లింగయ్య,తిరుపతి,శ్రావణ్,రాజశేఖర్, రాజయ్య,పాల్గొన్నారు.

## వీరనారి చిట్యాల ఐలమ్మ ఘన వర్ధంతి

వాస్తవం : వేములవాడ



రజాకార్లను తరిమికొట్టిన ధీరురాలు,ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఐలమ్మ చిత్ర ఫోటోకు పూల దండలు వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ..దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి ఐలమ్మ రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారిచూపిన వీర మాత చిట్యాల ఐలమ్మ స్వేచ్ఛ కల్పించిందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.దొరలకు పెత్తందారులకు ఎదురొడ్డి పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పలువురికి ఆదర్శం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, తెలంగాణఉద్యమనాయకులు అందె సుభాష్ లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు కంచర్ల నర్సింలు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఆమెకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు భూస్వాములను పెత్తందారులను ఎదిరించి నిలిచిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ ఆశయాలను తెలంగాణ బిడ్డలందరు కొనసాగించాలన్నారు.తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పెట్టుబడిదారులు పెత్తందారులకు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ అన్నారు.ఆమె స్ఫూర్తితో ఈనాడు సమాజమంతా ప్రశ్నించే తత్వం పెంపొందించుకోవాలని సూచించారు.వివిధ పార్టీ నాయకులు వీరవనిత చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి పందిర్ల లింగం గౌడ్,బండారి బాల్ రెడ్డి,నంది కిషన్,మేగి నర్సయ్య,గంట కార్తీక్ గౌడ్,పుల్లయ్య తిరుపతి గౌడ్ గంట బుచ్చ గౌడ్, ఎలగందుల నరసింహు లు, చెన్ని బాబు,అంతేర్పుల గోపాల్,మెండే శ్రీనివాస్ యాదవ్,రాజేష్ ,మాజీ ఏఎంసీ డైరెక్టర్ పెద్దూరి కిష్టయ్య,రజక సంఘం ప్రతినిధులు గొల్లపల్లి సురేష్,తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

### చింతల సత్యనారాయణరెడ్డి ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి

వాస్తవం : మోత్కూరు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీలో చురుకుగా పని చేసిన దివంగత చింతల సత్యనారాయణ రెడ్డి,ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నాడు సత్యనారాయణ రెడ్డి 62వ జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీలో పనిచేస్తూనే జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృత్తిరీత్యా, ఫార్మాసిస్ట్ గా పనిచేసి పేద ప్రజలకు అనేక సేవలు అందించారని అనే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్,చేతరాశి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల అనుచిత వాక్యలు చేసిన వ్యక్తి పై ఫిర్యాదు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్ మంగళవారం ఎస్సై రాహుల్ రెడ్డికి లిఖితపూర్వకంగా తెలియజేశారు,వాయిస్ ఎల్లారెడ్డిపేట మండల్ , ఎల్లారెడ్డిపేట మండలం వాట్సప్ గ్రూపులలో 9182 4368 01 సెల్ నెంబర్ తో బి ఆర్ ఎస్ డిజిటల్ సిరిసిల్ల ఆష్ 5 తో ఒక వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైరల్ చేస్తున్న వ్యక్తిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్సై రాహుల్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు,ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి బుచ్చిలింగి సంతోష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, ఇలియాస్ బాబాలున్నారు

# ప్రొటోకాల్ లేకుండా సమీక్షలో ఎలా పాల్గొంటారు

బిఆర్ఎస్ అధ్యక్షులు

వలిగొండ : వాస్తవం



మండల పరిషత్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి కోసం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అధికారులతో పాటు కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేకున్నా వారు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య దేశం చట్టాలను అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడం దుర్మార్గమైన చర్య గతంలోనూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లోను ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలోను రేషన్ కార్డుల పంపిణీ లోను సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోనూ ఎలాంటి అర్హత లేకున్నా కాంగ్రెస్ నాయకులు వీటిని ప్రారంభించ రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనర్హులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఉన్నవారికే అధికారులు పంపిణీ కార్యక్రమాలు చేయించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి హెచ్చరించారు

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



వలిగొండ : వాస్తవం

మండలకేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భముగా ఆమె చిత్ర పటానికి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాలు అర్పించారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ దోపిడీదారులకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యాన్ని తీసుకువచ్చారని, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. అనంతరం స్థానికఎంపిడిఓకార్యాలయంలోఎంపిడిఓ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో, సిపిఎం ఆధ్వర్యంలో, సిపిఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి,పాశం సత్తిరెడ్డి,బదుగుసత్యనారాయణ,నూతిరమేష్,కుంభంవెంకటపాపిరెడ్డి,గరిసెరవి,సంజీవరెడ్డి,పలుసం సత్యనారాయణ, సతిరెడ్డి,సత్యనారాయణ,రవీందర్,జాంగా రెడ్డి,కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు

## వేగంగా నిర్మించాలి



వలిగొండ : వాస్తవం

ప్రభుత్వం పేదలకు పంపిణి చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగాంగా చేయించాలని శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసిఅందుబాటులోకి తీసుకొని రావాలి అని తెలిపారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ పల్లవి, ఎపిఓ కేదారీశ్వర్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి

శంకరపట్నం : వాస్తవం



ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, మానసిక ఒత్తిడి, ఒంటరితనం, ప్రేమాభిమానాల లోపం వంటివి చాలామంది ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. చావు గురించి మాట్లాడటం, ఒంటరిగా ఉండటం, నిరాశలో మునిగిపోవడం, ఆత్మహత్య సాధనాలను సిద్ధం చేసుకోవడం వంటి సంకేతాలు గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తం కావాలని ఆయన సూచించారు. అలాంటి వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్, మెడిటేషన్,కుటుంబ ప్రేమాభిమానాలతో ప్రోత్సహిస్తే ఆత్మహత్యల ముప్పు గణనీయంగా తగ్గుతుందని వివరించారు. క్షణికావేశంతో ఆత్మహత్యకు ప్రయత్నించే వారిని అడ్డుకుంటే,తర్వాత వారే అవసరం లేకుండా చేశాం'అని చెప్పే పరిస్థితి వస్తుంది అని ఎస్సై శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. డిప్రెషన్ లేదా సైకియాట్రిక్ సమస్యలున్నవారిని మందులు,కౌన్సిలింగ్ ద్వారా రక్షించవచ్చని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతి వర్గంలోనూ ఆత్మహత్యలు జరుగుతున్నాయన్న విషయాన్ని గుర్తుచేశారు. తల్లిదండ్రులు పిల్లలపై చదువుల ఒత్తిడిని తగ్గించాలని, యువతకు తరచూ కౌన్సెలింగ్ అందేలా చూడాలని, కుటుంబ గొడవలు జరిగితే సైకియాట్రిస్టుల సహాయం తీసుకోవాలని ఎస్సై శేఖర్ రెడ్డి సూచించారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

శంకరపట్నం : వాస్తవం



తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధెట్కర్యశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. శంకరపట్నం బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరత్వం మరువలేనిదన్నారు.భూమి,భుక్తి,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి , తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నరేందర్, ఎల్కపల్లి సంపత్, బిజీలి సారయ్య, శక్తీ కేంద్ర ఇంఛార్జి రాసమల్ల శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

వాస్తవం : మోత్కూరు



జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ వీర తెలంగాణ యోధురాలుచాకలి ఐలమ్మ గారి 40 వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లులి భూమీకోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తికోసం విరోచ్చితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చింది.నిజాం నావాబ్ నిరంకుశ పాలనకు విసునూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా, దగా పడుతున్న పేద ప్రజలకు అండగా ఉంటూ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నడుంబిగించి తన పంట పొలాలను కాపాడుకునేందుకు దేశ్ముఖ్ గుండాలను ఎదిరిస్తూ ఆంధ్రమహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టుల అండతో పంట పొలాలను కాపాడుకొని తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కీర్తి బాహుటగా నిలిచింది. పండించిన పంటలను దోచుకోవటానికి నిజాం దేశ్ముఖ్ గుండాలు చేసిన కుట్రలను తిప్పికొట్టి గ్రామాలలో పోరాట స్ఫూర్తిని రగిలించి వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పల్లెల్లలో ప్రజలు తిరుగాబడేలా చైతన్యం కలిగించింది.ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాచకొండ రాములమ్మ, కూరెల్ల నరసింహ షేక్ శ్రీను, కందుకూరి నరసింహ గుండు లక్ష్మి బాలమని అలివేల నవనీత సంధ్య రేణుక తహేరా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 21వ డివిజన్ పరిధిలో

# ఘనంగా చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ కమిషనర్**

మేడిపల్లి : వాస్తవం



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 100రోజుల ప్రణాళిక లో ముగింపులో భాగంగా 21 డివిజన్ పరిధిలోని రాజశేఖర్ కాలనీలో చిల్డ్రన్ పార్క్ ముఖ్య అతిథులు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్,స్పెషల్ ఆఫీసర్ పంకజ, కమిషనర్ శైలజ,పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, బి-బ్లాక్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేసుకొని ఆరోగ్యంగా ఉండొచ్చని, పిల్లల కోసం ఎన్నో ఆడుకునే ఆట వస్తువులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు,మాజీ కార్పొరేటర్లు సీసా వెంకటేష్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి,అధికారులు,జనరల్ సెక్రెటరీ విశ్వంగుప్తా ,నగరపాలకసంస్థ అధికారులు,సిబ్బంది,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,సీనియర్ నాయకులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,వార్డు కమిటీ సభ్యులు,సీనియర్ సిటిజన్స్,మహిళలు,యువకులు,పిల్లలు,ప్రజలు,పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కొండూరి

వాసవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్ పూర్ మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా మృతి చెందినందున వారి కుటుంబాన్ని పరామర్శించి,దైర్యం చెప్పి కుటుంబానికి అండగా ఉంటామని కొండూరు రవీందర్ రావు వారికి భరోసా కల్పించినారు.వారి వెంట సిరిసిల్ల ఫాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,వైస్ చేర్మెన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, మాజీ చైర్మన్ ఉమా రెడ్డి సత్యనారాయణ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులుబు గజబింకార్ రాజన్న,సీనియర్ నాయకులు పడిగల రాజు,సీఈఓ బుర్ర నరేష్ సుధాకర్ రెడ్డి,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆపన్నులకు అభయస్తంగా సీఎంఆర్ఎఫ్

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**



శంకరపట్నం : వాస్తవం

ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం మానకొండూర్ మండల పరిషత్ సమావేశమందిరంలో మండలానికి చెందిన 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వంద మందికి 19వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 33.31 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,బండి మల్లేశం,రామిడి తిరుపతి,కోంద్ర సురేష్,ఇర్ఫాన్, కనకం అశోక్,గొల్లెన కొమురయ్య,బాపురావుపాల్గొన్నారు.

**ప్రాథమిక పాఠశాలలో సౌకర్యాలు**

## కల్పించాలని ఎమ్మెల్యేకి వినతి



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న మౌలిక సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కి వినతి పత్రం సమర్పించారు.పాఠశాల ప్రహరీ గోడ,డ్రైనేజీ సిస్టం,పాఠశాల గేట్లు సీసీ కెమెరాల ఏర్పాటుపై వినతి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డా.ఎన్ గౌతమ్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన**

## శ్రావణ్ కుమార్ యాదవ్,వారి టీమ్



వాస్తవం : జూబ్లిహిల్స్

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పదవిని సమర్థవంతంగా నిర్వహించిన డాక్టర్.ఎన్.గౌతం రావుకిభారతీయ జనతా పార్టీ అధిష్టానం మరో పదవిని కట్టబెట్టింది.భారతీయ జనతా పార్టీ కి గౌతమ్ రావు చేసిన సేవలను భారతీయ జనతా పార్టీ పెద్దలు గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా పదవిని కట్ట బెట్టారు ఈ సందర్భంగా డాక్టర్ .ఎన్.గౌతమ్ రావుకి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి శ్రవణ్ కుమార్ యాదవ్,వారి టీమ్,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాఘవ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బంగా రం చంద్రశేఖర్,లీగల్ సెల్ కో కన్వీనర్ కస్తూరి మహిపాల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు దండుగుల శ్రీను పాల్గొన్నారు.

# రాజకీయ పోస్టులపై కేసులు చెల్లవు

## ‘నల్లబాలు’ కేసులో హైకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

పరిరక్షణతోపాటు కేసుల నమోదు, విచారణ యాంత్రికంగా, ఏకపక్షంగా జరగకుండా నిరోధించే క్రమంలో మార్గదర్శకాలను జారీ చేస్తున్నట్టు ప్రకటించింది. చట్టాలకు అనుగుణంగా పోలీసులు పనిచేయాలని కోర్టు స్పష్టంచేసింది. ట్విట్టర్ వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్వీట్స్ చేశారని చెప్పి కేసు నమోదు చేయడం చట్టవ్యతిరేకమని వెల్లడించింది. సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని తెలిపింది. పోలీసులకు ఫిర్యాదు చేసే వ్యక్తి లేదా కేసులను నమోదు చేసే పోలీసులు, ఆ పోస్టుల వల్ల ఎవరికి నష్టం జరిగిందో విశ్లేషణ చేయకుండా ఏకపక్షంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చెల్లదని పేర్కొంది. వ్యక్తిగతంగా నష్టం ఎవరికి జరిగిందో అంచనా వేయాల్సిన బాధ్యత పోలీసులదని చెప్పింది. ఆ తరువాతే పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని సుప్రీంకోర్టు సైతం మార్గదర్శకాలను జారీచేసిందని గుర్తుచేసింది. సీఎంకు వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయని, సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొంటూ అసత్యపు పునాదులపై కేసులు కొనసాగించడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. నిజంగానే పరువు పోతే, బాధితుడే నేరుగా ఫిర్యాదు చేయాలిగానీ మూడో వ్యక్తి తమ నాయకుడి పరువు పోయిందని ఫిర్యాదు చేస్తే.. దాని ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేయడం చెల్లదని తీర్పు చెప్పింది.

**అవి రాజకీయ విమర్శలు మాత్రమే**

‘నో విజన్, నో మిషన్, ఓన్లీ ట్వంటీ పర్సంట్’, ‘రాష్ట్రానికి తెగులు కాంగ్రెస్ కీడు., సీఎం రేవంత్‌రెడ్డిది 20 పర్సంట్ కమీషన్ పాలన’, ‘ప్రభుత్వానికి విజన్ లేదు మిషన్ లేదు’ అంటూ బీఆర్ఎస్ అధికారిక హ్యాండిల్‌లో చేసిన పోస్టులను నల్లబాలు రీపోస్ట్ చేశారు. వీటిపై కేసులు నమోదుచేసిన పోలీసులు నల్ల బాలును 20 రోజులపాటు జైల్లో పెట్టారు. దీనిపై నల్లబాలు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది టీవీ రమణారావు వాదనలు వినిపిస్తూ.. ఇవేమీ క్రిమినల్ చర్యలు కావని, రాజకీయ విమర్శలని, కానీ హింస, దురుద్దేశం, అల్లర్లు సృష్టించే పోస్టులని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టిందని తెలిపారు. ‘పోలీసులు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 192, 352, 353 కింద కేసులు నమోదు చేయడం చెల్లదు. పిటిషనర్ నల్లబాలు పెట్టిన సోషల్ మీడియా పోస్టుల వల్ల కీర్తిప్రతిష్టలు దెబ్బతిన్నాయంటే నేరుగా సీఎం లేదా ఆయన పార్టీ ఫిర్యాదు చేయాలి. పోలీసులు లేదా ఇతరులు ఫిర్యాదు చేయడానికి వీల్లేదు. వీటి ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయడం చట్ట వ్యతిరేకం’ అని అన్నారు. దీనిపై పోలీసుల తరఫు న్యాయవాది స్పందిస్తూ, పిటిషనర్ నల్ల బాలు ఇలాంటి కేసుల్లో నిందితుడిగా ఉన్నారని, కావాలని సీఎంను కించపరుస్తూ ప్రజల్లో సీఎంపై ఆగ్రహం కలిగించేలా పోస్టులు పెట్టారని చెప్పారు. కేసుల విచారణను కొనసాగించాలని కోరారు.

**వ్యక్తి స్వేచ్ఛతోనే రాజకీయ విమర్శలు: హైకోర్టు**

ఇరుపక్షాల వాదనల తర్వాత జస్టిస్ ఎన్ తుకారాంజీ స్పందిస్తూ.. ‘రాజకీయ విమర్శలు కఠినంగా లేదా ఘాటుగా ఉన్నప్పటికీ అవన్నీ రాజ్యాంగంలోని 19(1)(ఏ) అధికరణం కింద భారత పౌరుడికి లభించిన వ్యక్తిగత స్వేచ్ఛలోకి వస్తుంది. అవి రాజకీయ విమర్శలే. హింస, అల్లర్లు, దురుద్దేశపూర్వక ప్రేరణ వంటి చర్యలకు దోహదపడే విమర్శలు కావు. ఇందుకు సెక్షన్లు వర్తించవు. ప్రతిష్ట దెబ్బతిన్నదనే అంశానికి వస్తే.. ఎవరి పరువు, ప్రతిష్టలు దెబ్బతిన్నాయని భావించారో వాళ్లే ఫిర్యాదు చేయాలి. ఇక్కడ ఆ విధంగా జరగలేదు. ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా యాంత్రికంగా, ఎలాంటి దర్యాప్తు చేయకుండా, చట్టవ్యతిరేకంగా నమోదు చేశారని స్పష్టమవుతున్నది. లలిత్‌కుమారి కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నది. ఈ నేపథ్యంలో పిటిషనర్ నల్ల బాలుపై పోలీసులు నమోదు చేసిన మూడు ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తున్నాం. రామగుండం, కరీంనగర్, గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుస్టేషన్లలో నమోదైన కేసులను కొనసాగించాల్సిన అవసరం లేదు. పిటిషనర్‌పై పరువు నష్టం కేసు నమోదు చేయాలంటే, తప్పనిసరిగా బాధితుడు మాత్రమే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. నల్ల బాలు సోషల్ మీడియా వేదికగా చేసి ట్వీట్స్ పూర్తిగా రాజకీయ విమర్శలు మాత్రమే. అశ్లీలత, అల్లర్లు, హింసల కిందకు రానేరావు. వాటిని ప్రేరేపించే ట్వీట్స్ కూడా కావు. పరువు నష్టం అనే పోలీసుల వాదన ప్రకారం చూసినప్పటికీ ట్వీట్స్ వల్ల పరువుపోయిందని భావించే బాధితుడు ఫిర్యాదు చేయలేదు, కాబట్టి అవి చెల్లవు’ అని తీర్పు చెప్పారు.

**సహజ న్యాయ సూత్రాలకు భంగం**

బాధితుల హక్కుల పరిరక్షణ, అధికారుల బాధ్యతలపై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కేసు విచారణ తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. రాజ్యాంగ అధికరణాల ప్రకారం ప్రతి పౌరుడికి త్వరిత న్యాయం పొందే హక్కు ఉందని గుర్తుచేసింది. బాధితులతో సంబంధం లేకుండా పోలీసులు నిర్ణయం తీసుకోవడం అన్యాయమని ఆక్షేపించింది. ఇది సహజ న్యాయసూత్రాలకు భంగం కలిగించడమేనని వ్యాఖ్యానించింది. చట్ట ప్రకారం బాధితులకు న్యాయ పరిరక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తేల్చి చెప్పింది. విచారణ చట్ట ప్రకారం చేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రజా సేవకులుగా ఉన్న అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోతే న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తంచేసింది. ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం పోలీసులు వ్యవహరించలేదని తప్పుపట్టింది. చట్ట ప్రకారం ఆధారాలు లేకుండా కేసులో నిర్ణయం తీసుకోవడం చెల్లదని తేల్చింది. రాజ్యాంగంలోని 32వ అధికరణం ప్రకారం వ్యక్తులు తమ హక్కులను రక్షించుకునే మార్గాలను కోర్టులు నిర్దేశించడం ద్వారా న్యాయ వ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయని హైకోర్టు అభిప్రాయపడింది.

**రాజకీయ విమర్శలపై నేరారోపణలు చెల్లవు**

విమర్శనాత్మక అంశాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారన్న కారణంగా క్రిమినల్ కేసులతో చర్యలు తీసుకోడానికి వీల్లేదని కోర్టు స్పష్టంచేసింది. ‘పరువు నష్టం. ద్వేషపూరిత ప్రసంగం. హింసను ప్రేరేపించేది, సామాజిక అశాంతికి దారితీస్తుంది వంటి ఆరోపణలను ఆధారాలు ఉంటేనే కేసు కొనసాగించాలి. కేవ లం రాజకీయ విమర్శ చేశారని చెప్పి నేరారోపణలు చేయడానికి వీల్లేదు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారని చెప్పి రామగుండం, కరీంనగర్ పోలీసుస్టేషన్లలో నమోదైన మూడు కేసులను నల్ల బాలు అలియాస్ దుర్గం శశిధర్‌గౌడ్ సవాల్ చేయడాన్ని సమర్థిస్తున్నాం’ అని పేర్కొంది.

**హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**

ఈ తీర్పు సోషల్ మీడియా పోస్టులపై అడ్డగోలుగా కేసులు పెట్టే ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 21 నెలలుగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సోష ల్ మీడియా కార్యకర్తలపై రాజకీయ ప్రేరేపితమైన కేసులు పెట్టి వేధిస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ మద్దతుదారులు, సోషల్ మీడి యా యోధులపై వేధింపులను తక్షణమే ఆపాలని కేటీఆర్ తెలంగాణ డీజీపీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అణచివేత విధానాలను పకన పెట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకు నడవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తన కార్యకర్తలకు, కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పోరాడుతున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**హైకోర్టు మార్గదర్శకాలు ఇవీ..**

ఈ సందర్భంగా హైకోర్టు పలు మార్గదర్శకాలను జారీ చేసింది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది తేల్చుకోవాలి. సోషల్ మీడియా పోస్టుల వల్ల పరువుపోయిందని మూడో వ్యక్తి ఫిర్యాదు చేస్తే చెల్లదు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. ఎవరి పరువు పోయిందో ఆ వ్యక్తి ఫిర్యాదు చేస్తేనే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలతో కూడిన పోస్టు సోషల్ మీడియాలో ఉందని చెప్పి దానిని నేరంగా పరిగణించడానికి వీల్లేదు. హింసను ప్రేరేపించే విధంగా పోస్టు ఉంటే ఆ తరహా కేసు నమోదు చేయవచ్చు. పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత నిందితుడిని అరెస్టు చేసే ముందు సుప్రీంకోర్టు అర్నేశ్‌కుమార్ కేసులో జారీచేసిన మార్గదర్శకాలను విధిగా అమలుచేయాలి. రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని కూడా సుప్రీంకోర్టు చెప్పింది. పరువు నష్టం వాటిల్లిందనే ఆరోపణలతో చేసే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ పెట్టే ముందు, చట్ట నిబంధనల ప్రకారం బాధిత వ్యక్తి అవునో కాదో పోలీసులు నిర్ధారణ చేసుకోవాలి. సోషల్ మీడియా పోస్టులతో సంబంధంలేని ఇతరుల తరఫున మూడో వ్యక్తి చేసే ఫిర్యాదులకు విచారణార్హత ఉండదు. ఏదైనా ఫిర్యాదు అందుకున్నా అందులో తీవ్ర నేరారోపణ ఉంటే, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుకు ముందే ప్రాథమిక విచారణ జరిపి చట్టపరమైన చెల్లుబాటు అంశాలు ఉన్నాయో లేవో తేల్చాలి. ఉంటేనే కేసు పెట్టాలి. హింస, ద్వేషం, అశాంతిని ప్రేరేపించే పోస్టులపై ప్రాథమిక ఆధారాలు ఉంటేనే కేసు నమోదు చేయాలి. కేదార్‌నాథ్‌సింగ్ వర్సెస్ బీహార్ కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి. ఘాటైన విమర్శనాత్మక రాజకీయ పోస్టులు, ప్రసంగాలపై పోలీసులు యాంత్రికంగా కేసులు నమోదు చేస్తే చెల్లదు. అవి శాంతిభద్రతలకు ముప్పు చేకూరేలా ఉంటేనే చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి. రాజ్యాంగంలోని 19(1)(ఏ) అధికరణం ప్రకారం సాధారణ రాజకీయ విమర్శలకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి. పరువు నష్టం వాటిల్లిందని చెప్పి పోలీసులు నేరుగా కేసులు నమోదు చేయడానికి వీల్లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించాలని పోలీసులు సూచన చేయాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ ఆదేశిస్తేనే పోలీసులు తదుపరి చర్యలు తీసుకోవాలి. యాంత్రిక అరెస్టులకు వీల్లేదు. సుపీంకోర్టు అర్నేశ్‌కుమార్ వర్సెస్ బీహార్ కేసులో జారీచేసిన మార్గదర్శకాలను పోలీసులు విధిగా అమలు చేయాలి. రాజకీయ ప్రసంగం లేదా పోస్టు లేదంటే ఇతర సున్నిత వ్యక్తీకరణ అంశాలపై ఫిర్యాదులు/పోలీసుల చర్యలు చట్టబద్ధంగా ఉండాలి. వీటిపై పోలీసులు ఎఫ్ఆర్ నమోదుకు ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుంచి లీగల్ ఒపీనియన్ తీసుకుని ముందుకు వెళ్లాలి. రాజకీయ ప్రేరేపిత ఫిర్యాదులు పనికి మాలినవని నిర్ధారణకు వస్తే ఆ కేసు దర్యాప్తును మూసేయాలి. దర్యాప్తునకు కారణాలు లేవని పేర్కొంటూ కేసు మూసేయాలి.

---

# నిమిషంలోపే

# కుల ధ్రువీకరణ పత్రం

**నూతన విధానంలో**

**15 రోజుల్లో 17,500 మందికి సర్టిఫికెట్లు..**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీని వేగవంతం, సులభతరం చేశామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించిన నిమిషంలోపే పత్రాలు జారీ అవుతున్నాయని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించిన నూతన విధానంపై సచివాలయంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి రాష్ట్రంలో 15 రోజుల క్రితం కొత్త విధానం అమలులోకి తెచ్చామని తెలిపారు. ఈ 15 రోజుల్లో 17,500 మందికి పైగా కుల ధ్రువీకరణ పత్రాలు పొందారని పేర్కొన్నారు. మారిన విధానం వల్ల ఏటా సుమారు 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. కొత్త విధానంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునేటప్పుడు ప్రతిసారి ఆమోద ప్రక్రియకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా జారీ చేసే కుల ధ్రువీకరణ పత్రంలో మొదటిసారి ఆమోదం తెలిపిన అధికారి పేరు, కొత్త జారీ తేదీ ఉంటాయన్నారు. పాత సర్టిఫికెట్ నెంబర్ తెలిసినవారు దాని ఆధారంగా వెంటనే కొత్త సర్టిఫికెట్ పొందచ్చని తెలిపారు. ఆ నెంబరు తెలియకపోతే జిల్లా, మండలం, గ్రామం, ఉపజాతి, పేరుతో శోధన చేసి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారని చెప్పారు. పేరు, ఇంటిపేరు, తండ్రి పేరు వంటి సవరణలకు మాత్రం జిల్లా అధికారికి ఫిర్యాదు చేసి, దరఖాస్తు చేసుకోవాల్సిందేనని తెలిపారు. కాగా, 2020 సెప్టెంబర్ 9న జారీ చేసిన జి.ఓ.ఎమ్.సంఖ్య 3 ప్రకారం హిందూ ఎస్సీ వర్గానికి చెందిన వారు క్రైస్తవ మతంలోకి మారి బీసీ-సీ వర్గంలోకి వచ్చే ప్రత్యేక సందర్భాల్లో మాత్రం పూర్వపు ఆమోద విధానమే అమల్లో ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

**ఖైదీలకు డిజిటల్ విద్య**

రాష్ట్రంలోని కారాగారాల్లో ఉంటున్న ఖైదీలకు డిజిటల్ విద్య, నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఖైదీల ఆరోగ్యం, మానసిక స్థితి పర్యవేక్షణకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరుగుతున్న 7వ ఆలిఇండియా ప్రిజన్స్ డ్యూటీ మీట్-2025లో రెండో రోజు, బుధవారం నిర్వహించిన ‘కల్చరల్ నైట్’కు మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్లను శిక్షా కేంద్రాలుగా కాక సంస్కరణ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఖైదీల్లో మార్పు తెచ్చేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణను ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సైబర్ హోప్ హెల్ప్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఏఐ ఆధారిత మెంటల్ హెల్త్ సపోర్ట్ సిస్టం ‘హోప్ ఐ’ని టీహబ్‌లో బుధవారం ఆయన ఆవిష్కరించారు. మానసిక సమస్యలకు పరిష్కారం చూపే సామర్థ్యం సాంకేతిక పరిజ్ఞానానికి ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణాలు కాపాడే ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా ఆవిష్కరణలు చేయాలని యువ ఆవిష్కర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ హబ్ సీఈవో కవికృత్, సైబర్ హోప్ హెల్ప్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ ఛైర్మన్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.